# ప్రాప్తం

ఒకరినుంచి
చేజారిన
ఆ పర్సు
మరో జీవితాన్ని
ఎలా మార్చింది?

**పి.రాధా మహాలక్ష్మి కథ**

ఖైరతాబాద్ ఆంజనేయస్వామి కోవెల ముందు ఇటూ అటూ బిచ్చగాళ్ళు బారులుతీరి కూర్చుని అడుక్కుంటున్నారు. "అయ్యా ధర్మం చెయ్యండి బాబూ పుణ్యం వస్తుంది" అంటూ.

ఆ వేళ శనివారం. భక్తులు కోకొల్లలుగా వచ్చి దైవదర్శనం చేసుకుంటున్నారు. యధాశక్తి దానధర్మాలు చేస్తున్నారు.

అప్పుడే ఆ పక్కనే కారాపి ఒక ఆసామి హడావుడిగా గుడిలోకి వెళ్ళడానికి గుమ్మం మీద అడుగుపెట్టాడు.

"ఆ బూట్లు ఇక్కడ ఇప్పండి బాబయ్యా. మేం చూస్తుంటాం" అంటూ అక్కడున్న ఒక బిచ్చగాడు అడగ్గానే ఆ ఆసామి వంగుని బూట్లు విప్పి అతనివద్ద వుంచి లోనికి వెళ్ళాడు. అతనలా వంగుని బూట్లు విప్పడంలో జేబులోంచి చాలా బరువుగా వున్న ఒక పర్సు బూట్లు కాపలా కాస్తున్న బిచ్చగాని వద్ద పడింది. ఆ బిచ్చగాడు దాన్ని తీసి జాగ్రత్తపెట్టాడు.

లోపలికెళ్ళిన ఆ ఆసామి ముమ్మారు దేవుడికి ప్రదక్షిణాలుచేసి, దండం పెట్టి, దేవుడిబొట్టు పెట్టుకొని మళ్ళీ హడావుడిగా బయటపడి బిచ్చగాడి వద్ద బూట్లు తీసుకుని బిచ్చగాడి చేతిలో పది పైసలు పెట్టాడు.

బిచ్చగాడు "బాబూ తమరి పర్సు కిందపడింది. నేను తీసి దాచాను. ఇదుగో తీసుకోండి'?

"ఆ అవును నాదే! అరె! ఎలా పడిపోయింది? నేను చూసుకోలేదే" టూ ఆత్రంగా అతని వద్ద దానిని న్నట్లే తీసుకొని పర్సు విప్పి నోట్లు ...బా లెక్కెట్టుకొని అందులోంచి ఒక్క రూపా



యినోటు తీసి బిచ్చగాడికిచ్చేడు.

"అదేటి బాబూ అన్ని వందలో, వేలో వున్న పర్సు నేను మీకిస్తే కనీసం ఆ సంతోషంలో ఒక్క పది— ఒక్క పదిరూపాయల నోటు కూడా ఇవ్వలేరా! నేనా పర్సు మీ కివ్వకుండా వుంటే మీరేం చేసేవారు?"

"పోరా ముష్టివెధవా! అప్పుడు పోలీసుర్ని

పిలిపించి నిన్ను పట్టించి జైలుకి పంపేవాణ్ణి. పదిరూపాయలు ఎవరూ ముష్టివెయ్యరు. రూపాయి ఇవ్వడమే గొప్ప'' అంటూ వెనక్కి తిరగకుండా విసవిసా కారువద్దకు నడిచాడు.

కొంపదీసి ఆ ముష్టివాడు ఏ వెయ్యో తీసుకొని మిగతా డబ్బుతో పర్సు ఇచ్చేడేమో నన్న అనుమానంతో పర్సుతీసి మళ్ళీ లెక్కపెట్టుకుంటూ ఆ ఆసామి

అంత డబ్బూ వుంటే ఆ యేడుకొండల వాడి హుండీలో నూటపదహార్లు వేస్తానని మొక్కుకున్నాడు.

ఇంతలో అటే వెళ్తున్న ఒక దొంగ ఆ పర్సుకొట్టేసి ఛటుక్కున ఆపక్కనే వున్న బిచ్చగాడి బొంతలో కూరి ''నేను మధ్యాహ్నం వచ్చి తీసుకుంటాను జాగ్రత్త అని రివ్వున దూసుకుపోయాడు. బిచ్చగాళ్ళంద రూ అడుక్కునే దృష్టిలో వున్నారు కనుక ఈ హఠాత్సంఘటనని ఎవరూ గుర్తించలే దు. ఆ ఆసామీ..

''దొంగ, దొంగ నా పర్సు పట్టుకుపో యాడు'' అని చిందులువేయడం రూపాయి పుచ్చుకున్న బిచ్చగాడు కూడా చూశాడు.

''భగమంతుడేం జేస్తాడు. సత్యానికి, న్యాయానికీ తల వొగ్గకపోతే, మంచిపనయిం ది. ఇలాంటోళ్ళకింతేగతి'' అని అనుకుం టూ మళ్ళీ తను అడుక్కునే ధోరణిలో ''అమ్మా, అయ్యా బాబూ పుణ్యం వస్తుంది ధర్మం చెయ్యండి'' అనడం మొదలుపెట్టా డు.

మధ్యాహ్నమైంది. జనం పల్చబడ్డారు. గుడికివచ్చే ప్రజాప్రవాహం ఆగింది. బిచ్చ గాళ్ళందరూ ఎవరికి వచ్చిన డబ్బులూ, అరటిపళ్ళూ, కొబ్బరి చిప్పలూ లెక్కెట్టుకుం టూ ఇళ్ళకెళ్ళి తిళ్ళు తిని మళ్ళీ సాయంకా లం నాలుగుగంటలకి అడుక్కునే డ్యూటీలో జాయిను కావడానికి తయారవుతున్నారు. యాదగిరి ఒక్కడే కదలకుండా కూర్చున్నా డు. యాదగిరి ఎదురుగ్గా కూచునే రంగడు

''ఏరా యాదగిరీ అన్నం తిని రావా ఏంది?''

''నువ్వు పోయిరారా రంగా. నాకాకలిగా లేదు. ఇయ్యాలేందో కడుపులో మంట వెరుస్తున్నాది. తినబుద్ధి కాదు''

''చూసినావురా యాదగిరీ అతగాడికి అంత డబ్బున్న పర్సు పడిపోతే తిరిగి ఇస్తే ఆడు రూపాయే ఇచ్చిస్డు. మంచి పనైపోనాది. భగవంతుడేటి జేత్తాడంట. అసువంటోళ్ళక ట్లనే గావాల''

''అవునురా యాదగిరీ పోలీసు రిపోర్టం టూ నెత్తిమొత్తుకుంటూ పోయిండు గందా! ఆ దొంగెవడో దొరుకుతాడంటావా?''

ఏమో ఆడి డబ్బెవరికి ప్రాప్తమో దేవుడాడి దగ్గరికే జేరుత్తాడు. రంగా నువ్వు పోయిరారా. నానిక్కడే నడుం వాలుత్తాను'' అంటూ రంగణ్ణి పంపించి వేసాడు యాదగి రి. అటు ఖైరతాబాదు చౌరస్తా వైపూ ఇటు సోమాజిగూడా రోడ్డువైపూ అలా మార్చి మార్చి ఆతృతగా ఎదురుచూస్తూనే వుండి పోయాడు.

మూడుగంటల ప్రాంతంలో రోడ్డు మీద రష్ లేనప్పుడు ఎవడో హడావుడిగా విశ్వేశ్వరయ్య స్టాట్యూనించి ఆంజనేయస్వా మి గుడివైపుగా పరుగెత్తుకు వస్తున్నాడు.

అటూ ఇటూ కార్లు కాని, సైకిళ్లుకాని ఏమీ లేవు. జనసంచారం కూడా ఏమంతగా లేదు. అతడు రోడ్డు క్రాస్‌చేసి గుడివైపుకి రాబోతూండగా ఎక్కడినుండి వచ్చిందో ఒక కారు వచ్చి అతని మీదుగా దూసుకుని పోయింది.

అంతే! అతను అక్కడికక్కడే కిందపడి ప్రాణాలు వదిలాడు. అందరితోపాటు యాదగిరి కూడా ఆ గుంపులోకి వెళ్ళిచూసాడు. అతణ్ణి ఇట్టే గుర్తుపట్టాడు. సందేహంలేదు. అతను పొద్దున్న ఆ కారు ఆసామీ దగ్గర పర్సుకొట్టేసి తన వద్ద బొంతకింద దాచి వెళ్ళిన దొంగ.

"ఆ భగమంతుని లీలలు ఎవరికెరుకవు తాయి" అని అనుకుంటూ యాదగిరి వెనక్కి వచ్చి బొంతని జాగ్రత్తగా చుట్టిపెట్టుకున్నాడు.

సాయంకాలం నాలుగుగంటలు కావస్తోంది. బిచ్చగాళ్ళంతా ఒక్కరొక్కరే అందరూ వచ్చి మళ్ళీ వాళ్ళవాళ్ళ స్థలాలలో కూర్చున్నారు. యాదగిరి కోటిగాడికి తన స్థలాన్ని రెండురూపాయల కద్దెకిచ్చి ఇంటికి బయలు దేరాడు.

రంగడడిగాడు— "ఏరా యాదగిరీ. ఇంటికి బోతూండావా?" అవునురా రంగా. ఇయ్యాల పెయ్యంతా మంటలు నెగుస్తావుంది. ఎండకి కావాల్ను. ఏడనన్నా సెరువు కాడికెళ్లి స్నానం చేసి వత్తారా! వంట్లో కులాసగుంటే సాయంత్రానికొత్తా. లేకుంటే నేదు" అంటూ చింకిబొంతని అతిజాగ్రత్తగా చుట్టిపట్టుకుని రైలుకట్ట అవతల వున్న తన చింకి గుడిసెలోకి అడుగుపెట్టాడు.

యాదగిరి గుడిసె తలుపు జేరవేసి పర్సు తీసి లెక్కచూసుకుంటే పదివేల రూపాయలు. అబ్బ తన జీవితం అంతా అడుక్కున్నా అంతడబ్బు సంపాదించలేదు. "దేముడేటి ఇయ్యాల తనమీదిలా కనికరం చూపించా"డని పొంగిపోయేడు.

వెంటనే అతనికి తన భార్య రంగిమీదికి



మనసుపోయింది.

రంగిని తాను అగ్నిసాక్షిగా పెళ్ళిచేసుకొన్నాడు. కాని ఏ పనీలేక తాను ముష్టెత్తి తెత్తావుంటే రంగికి కోపం వచ్చి "నువు కష్టపడి కూలీనాలీ చేసి తెచ్చిన్నాడు నీకాడికొత్తా. అందాకా నేను మాయమ్మా నాయనల కాడనే వుంటా" అంటూ వెళ్ళిపోయింది. రంగి కూరగాయలమ్ముకుంటున్నట్లు గుళ్ళో పూజారయ్య ఒక్కసారి చెప్పేడు.

యాదగిరి గడ్డం గీయించుకొన్నాడు. చెరువులో చాలాసేపు సబ్బురుద్దుకొని స్నానం చేశాడు. తనకున్న వాటిలో శుభ్రమైన మంచి బట్టలు తీసి వేసుకున్నాడు. వింకేబట్టలన్నీ మూటగట్టి గుడిసెలో ఒక మూలకి పెట్టుకున్నాడు. చేతిలో పర్సులోంచి డబ్బు తీసేసి వేరేవుంచి ఆ పర్సులో ఏవో కాగితాలుంటే వాటితోసహా బుడ్డి దీపంలోంచి కిరసనాయిలు తీసి పోసి అక్కడికక్కడే బూడిదచేసేసాడు. ఆ బూడిద మీద బాగా మన్ను పోసేడు. నోట్ల కట్టల్ని తువాలులో చుట్టి రంగి దగ్గరికెళ్ళాడు.

యాదగిరిని చూసిన రంగికి మొదట సంతోషమేసినా మళ్ళీ ముఖం మాడ్చుకుంది. "రంగీ, రంగీ ఏందే ముఖం మాడ్చుకుంటావూ? నాను యాపారం చేసి ఏలు, ఏలు డబ్బు గడించావే" అన్నాడు యాదగిరి

"ఆ నాకు తెలియదా ఏంది ముష్టియాపారం"

"ఆ అదే అనుకో. మనకి డబ్బు ప్రదానమా? యాపారం ప్రదానమా? ఇదుగో చూడు డబ్బు" అంటూ తువాలు ఇప్పి నోట్ల కట్టలు ఆమె ముందుంచాడు యాదగిరి.

రంగికి కళ్ళు జిగేలుమన్నాయి. ఒక్కసారి భయంతో వణికిపోయింది.

"మావా దొంగసొమ్ము కాదు గందా?"

"ఏందే నువ్వు వన్నెప్పుడు నమ్మావే రంగీ? అది దొంగసొమ్మయితే నీకాడికెందుకు వస్తుంది? నేనీపాటికీదుంటనా? జైల్లో వుండనూ?"

"అయితే ఈ డబ్బు మనదేనా మావా?

"అచ్చరాలా మనదే"

"అయితే మనింటికి ఆడ గుడిసెదీసేసి పెంకిటిల్లేయిద్దాం. సరా?"

"సర్లేవే మనిద్దరవూ ఇన్నాళ్ళకి కలిసుండాల్సిన ప్రాప్తం ఇప్పుడొచ్చిందే రంగీ"

రంగి పొంగిపోయి సంతోషంగా యాదగిరిని కౌగిలించుకొంది. యాదగిరి గుడిసెపోయి పెంకుటి పంచ చూసిన బిచ్చగాళ్ళు రంగి కూరగాయల వ్యాపారంలో బాగా గడించి ఇల్లు కట్టేందమకొన్నారు. ❀

